అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 25 జూన్ 2023 పేజీలు : 04

# బాబును నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు

- అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ వైకాపా
- సీఎం జగన్‌ను విమర్శించే అర్హత లేదు
- టీడీపీ నాయకులపై ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఫైర్


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కదిరి, జూన్ 24 ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును నమ్మే పరిస్థితుల్లో ప్రజలు ఎవరూ లేరని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ వైకాపా అని తెలిపారు. ప్రజలను మోసగించడంలో తెలుగుదేశం పార్టీ దిట్ట అని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదని తెలిపారు. బస్సు యాత్ర పేరుతో మరోసారి ప్రజలను మోసగించడానికి వస్తున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మంచి పని అయినా చేశారా అని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, మరోసారి ప్రజలను మభ్య పెట్టడానికి ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మందిపైన దాడులకు ప్రోత్సహించి ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు ప్రజలు ఎవరూ మర్చిపోలేదన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాల్లోనే 40వేల కోట్లు ఉన్న రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌ను రెండు లక్షల కోట్లకు తీసుకొచ్చి ప్రజలకు భరోసా కల్పించారన్నారు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చరిత్రలో ఏనాడూ లేని విధంగా ప్రజా సంక్షేమానికి పాటు పడ్డారని, ఇచ్చిన హామీలన్నింటినీ తూచా తప్పకుండా అమలు పరుస్తున్నారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్ల ప్రజలందరికీ అండగా నిలబడి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విద్యా, వైద్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ నాడునేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న జగన్‌పై ఇష్టాను సారంగా ఆరోపణలు చేయడం తగదన్నారు. సీఎం జగన్ చేపట్టిన కార్యక్రమాలను చంద్రబాబు కాపీ కొట్టి మరొక అపద్దపు మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసింది శూన్యమని విమర్శలు గుప్పించారు. జగన్‌మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ నాయకులు అనవసరంగా విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అప్పులు చేసి పథకాలందిస్తే.....

# సంపద సృష్టించి పేదలకు అందించే గ్యారంటీ చంద్రబాబుది

- భవిష్యత్తు గ్యారెంటీ
బస్సుయాత్రలతో తెదేపా నేతలు


టిట్కో గృహాల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చూపుతున్న తెదేపా నేతలు

**శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:**
సైకో పాలనతో అప్పులు చేసి పథకాలు అందిస్తూ గొప్పలు చెప్పుకున్న బుద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది అయితే... దేశ విదేశీ సంస్థలు, కంపెనీలు తీసుకువచ్చి పేదలకు అందించే గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుది అని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. శనివారం జోన్-5 భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 02:30 గంటల సమయంలో నల్లమాడ మండలం బొగ్గులపల్లి వద్ద పుట్టపర్తి నియోజకవర్గంలోకి ప్రవేశించగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకొని ఘనస్వాగతం పలికాయి. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నాయకులందరికీ భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటాలు అందించడంతో పాటు శాలువలు కప్పి ఘనంగానేతలకు స్వాగతం పలికారు. ఈ బస్సు యాత్రలో భాగంగా టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై బొగ్గుల పల్లి వద్ద వేసిన శిలాఫలకంనుచూపెడుతూ సెల్ఫీఫోటో చూపిస్తూ మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, కాలువ శ్రీనివాసులు, పరిటాల సునీతమ్మ, నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, కందికుంట వెంకటప్రసాద్, బిటి నాయుడు, తిప్పేస్వామి, బచ్చల పుల్లయ్య, హనుమంతరాయచౌదరి, ఉమామహేశ్వర్ నాయుడు, పర్వీన్ బాను, టిడిపి బిసిసెల్ నాయకులు అంబిక లక్ష్మినారాయణ, రంగయ్య, జెరిపిటి నరసింహామూర్తి, తెదేపా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నియోజకవర్గ నాయకులు సంగాసుధాకర్, తదితరులు ఫోటోలు దిగారు. అనంతరం అక్కడి నుండి రామాపురం, గోపేపల్లి, రాగానిలప్లి, నల్లమాడక్రాస్, నల్లమాడ వరకు బస్సు యాత్ర సాగింది. నల్లమాడలో ప్రజలు పెద్ద ఎత్తున బస్సు యాత్రకు స్వాగతంపలికారు. అక్కడ నుండి బండ్లవాండ్లపల్లి, బాలంవారిపల్లి, అరవాండ్లపల్లి, చెర్లోపల్లి, వెంగళమ్మచెరువు, వీరజిన్నయ్యపల్లి మీదుగా కర్ణాటకనాగేపల్లికి చేరుకొని అక్కడ తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళచూపుతూ సెల్ఫీలు దిగారు. అలాగే పుట్టపర్తి చిత్రావతినదిపై నిర్మించిన చెక్‌డ్యాం వద్ద సెల్ఫీలు దిగి జనకంపల్లి మీదుగా బుక్కపట్నంకు బస్సు యాత్ర చేరుకుంది. బుక్కపట్నం చెరువు కట్టపై కృష్ణా జలాలతో తొలిసారిగా బుక్కపట్నం చెరువు నింపిన సందర్భంలో మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించి పైలాన్‌వద్ద సెల్ఫీలు దిగి అక్కడి నుండి కొత్తచెరువు వరకు బస్సు యాత్ర కొనసాగింది. కొత్తచెరువులో దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించి బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీగా నిలిచే ఏకైక నాయకుడు చంద్రబాబునే అనే నమ్మకంతో మెజారిటీ ప్రజలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా నిర్వహించిన మహానాడులో చంద్రబాబు ప్రకటించిన సూపర్ -6 మినీ మ్యానిఫెస్టోలోని ఆరు పథకాలకే జగన్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిందని, ఇక ఎన్నికల ముందు ప్రకటించిన పూర్తిస్థాయి మ్యానిఫెస్టో ప్రకటిస్తే వైసిపి ఉనికే లేకుండా పోతుందన్నారు. జగన్ సైకో పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోయలేని ఆర్థిక భారంతో విలవిల్లాడుతున్నారన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన అనేక పథకాలను అధికారం మారినంతలోనే అభివృద్ధి ఆపివేస్తారా? అంటూ ప్రశ్నించారు. తెదేపా హయాంలో 600 మంది పేదలకు టిడ్కో గృహాలు 80 శాతం పూర్తి చేసి నిర్మిస్తే తరువాత అధికారంలోకి వచ్చి వైకాపా ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీపై కక్ష పెట్టుకొని పేదలను బలి చేయడం ఎంతవరకు సమంజసమనిప్రశ్నించారు. టిడిపిపై కక్ష ఉంటే పేదలు ఏం పాపం చేశారని?ఈ ప్రభుత్వానికి చేత కాకపోతే 2024 ఎన్నికల తరువాత అధికారంలోకి రాగానే గృహాల లబ్ధిదారులైన పేదలకున్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తినియోజకవర్గంలోని ఆరుమండలాల కన్వీనర్లు రామాంజినేయులు, విజయకుమార్, మల్లిరెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, మైలే శంకర్, జయచంద్ర, గోపాల్ రెడ్డి, పుట్టపర్తి మున్సిపాలిటీ కన్వీనర్ రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జాకీర్, ఎస్‌సి సెల్, ఎస్‌టి సెల్ నాయకులు రామాంజి, కాలేనాయక్, పుట్టపర్తిమున్సిపాలిటీ కౌన్సిలర్లు రత్నప్ప చౌదరి, మైనారిటీ నాయకులు అబ్బాస్, సలామ్, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, నేతలు

# గురుకులంలో మైనర్ బాలికపై అత్యాచారం..?!

- ఆలస్యంగా బయటపడటంతో పోలీసులను ఆశ్రయించిన విద్యార్థిని కుటుంబం
- అక్కడ పనిచేసిన కిందిస్థాయి ఉద్యోగితోపాటు మరొక వ్యక్తి లైంగిక దాడిచేసినట్లు పిర్యాదు
- విద్యార్థిని గురుకులానికి వెళ్లనని మోరాయించడంతో వెలుగులోకి వచ్చిన ఉదంతం
- రంగంలోకి దిగి సమగ్ర విచారణ చేపట్టిన ఉరవకొండ పోలీసులు

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త**
ఉరవకొండ ప్రాంతంలోని ఒక బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుకొంటున్న 13 సంవత్సరాల వయసుగల మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని సమాచారం. పాఠశాలలో పనిచేసిన కిందిస్థాయి ఉద్యోగితోపాటు బయటి నుంచి తాను వెంట తీసుకొచ్చిన మరొక వ్యక్తి కలిసి బాలికపై అత్యాచారం చేసినట్లు శనివారం బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే...
ఉరవకొండ ప్రాంతానికే చెందిన తండ్రిలేని దళిత బాలికకు కూలిపని చేసుకునే తల్లి మాత్రమే ఉంది. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరి అక్కడే చదువుకొంటూ ప్రస్తుతం 7వ తరగతి పాసై 8వ తరగతికి వచ్చింది. అయితే వేసవి సెలవులకు గురుకులం నుండి ఇంటికి వచ్చిన బాలిక గురుకులం తెరిచినా తిరిగి వెళ్లడానికి నిరాకరించడంతో తల్లి ఇతర కుటుంబ సభ్యులు గట్టిగా అడగ్గా తనపై జరిగిన లైంగిక దాడి గూర్చి వివరించింది. గురుకులంలో ఇదివరకు పనిచేసిన దిగువశ్రేణి ఉద్యోగి అక్కడే పనిచేస్తున్న దిగువశ్రేణి మహిళా ఉద్యోగి సహకారంతో వేసవి సెలవులకు ముందు ఉగాది పండుగ, మరుసటి రోజు రాత్రి సమయంలో గురుకులంలోని హాస్టల్‌కు మరొక వ్యక్తితో కలిసి వచ్చి తనకు మత్తుమందు ఇచ్చి నోటికి ప్లాస్టర్ వేసి కాళ్లు చేతులు కట్టి పై గదిలో కొట్టి పడేసి ఒకరి తరువాత మరొక బాలికపై అత్యాచారం చేశారని బాలిక కుటుంబం సభ్యులు చెబుతున్నారు. న్యాయం చేయాలంటూ శనివారం మధ్యాన్నం బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో వారు వెంటనే రంగంలోకి దిగి గురుకుల పాఠశాల, అక్కడ పనిచేసే దిగువశ్రేణి మహిళా ఉద్యోగి ఇంటికి వెళ్లి విచారించినట్లు సమాచార ం. ఇదిలావుండగా బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దిగువశ్రేణి ఉద్యోగి గత ఏడాది జూలైలో మరొక గురుకులానికి బదిలీ అయి ఉండటం విశేషం. కాగా ఈ విషయమై ఆదివారం స్పష్టత వచ్చే అవకాశం కనబడుతోంది.
**ఎస్ఐ ఏమన్నారంటే..** బాలిక కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ప్రభాతవార్తకు తెలిపారు. సమగ్ర విచారణ చేస్తున్నామని వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ప్రయోజనాలు కల్పించడమే 'జగనన్న సురక్ష' లక్ష్యం

- వాలంటీర్లు లబ్ధిదారుల సమగ్రడేటా సేకరించాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు


మహిళలతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తిరూరల్, జూన్ 24, ప్రభాతవార్త**
అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ప్రయోజనాలను కల్పిచండమే 'జగనన్న సురక్ష' యొక్క ముఖ్యలక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు స్పష్టం చేశారు. శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని నిడుమామిడి గ్రామంలో జగనన్న సురక్ష గృహ సందర్శన కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఓ భాగ్యరేఖ, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాలంటీర్లతో ముఖాముఖి చర్చించారు. వాలంటీర్లు ఇంటింటా తిరిగి లబ్ధిదారుల నుండి సమగ్ర డేటా సేకరించాలన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, పౌర సేవల కోసం నిబద్ధత, జవాబుదారి తనం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ క్రమంలో స్పందన, జగనన్నకు చెబుదాం (1902) తీసుకొని రావడం జరిగిందన్నారు. ఆ క్రమంలో ఏ ఒక్క అర్హత ఉన్న లబ్ధిదారులకు పథకాలు అమలు కాకుండా ఉండరాదన్నది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయమన్నారు. ఈ నేపథ్యంలో జగనన్న సురక్ష చేపట్టడం జరుగుతోందన్నారు. వాలంటీర్లు జూన్ 24 నుండి 30వ తేది వరకు వారి వారి పరిధిలోని ప్రతి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాలు, వివరాలు నమోదు చేసి వారి ఫోటో క్యాప్చర్ చేయాలన్నారు. అదే సమయంలో ఇంకా ప్రభుత్వ పరంగా ఏదైనా పథకం అర్హత ఉండి పొంది ఉండకపోతే అందుకు సంబంధించిన రికార్డులను సేకరించాలన్నారు. వాలంటీర్, గ్రామ కార్యదర్శులుప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లబ్ధిదారులకు జనన, మరణ, వివాహ తదితర ధృవపత్రాలు జరాఈ తో పాటు సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సుమారు 300 పైగా సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. జగనన్న సురక్ష సమయంలో ప్రజలు కోరే 11 రకాల సేవలు ఉచితంగా ఎటువంటి రుసుమువసూలు చేయకుండా అందించాల్సి ఉంటుందని,ప్రజలకు అవగాహన కలుగ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ మధులత, తహశీల్దార్ నవీన్‌కుమార్, ఎంపిడిఓ అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుష్ప, నూర్‌మహమ్మద్, సంబంధిత సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వరరావు



**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా. కెఎస్. వెంకటేశ్వరరావును నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు కడపలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసి మంచి సేవలు అందించిన విషయం తెలిసిందే.

## బస్సు యాత్ర మొదలుకాగానే

# వైసీపీలో వణుకు పుట్టింది


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

- ఇప్పటికే టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు
- బస్సు యాత్ర ద్వారా నాలుగేళ్ల వైసీపీ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్తున్నాం
- పెద్ద ఎత్తున తరలి వచ్చి యాత్రను విజయవంతం చేయండి
- మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

**రామగిరి, జూన్ 24 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ చేపట్టినటువంటి బస్సు యాత్ర మొదలు కాగానే వైసీపీ నాయకుల్లో వణుకు పుట్టిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బస్సు యాత్రకు సంబంధించి పార్టీ నాయకులతో కలిసి రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

మిగతా 2లో...

# సెబ్ పోలీసుల నుండి పరారీ అయ్యి.. లొంగిపోయిన నిందితుడు

**హిందూపురం, జూన్ 24, ప్రభాతవార్త**
కల్తీ కల్లు కేసులో అరెస్టు అయిన నిందితుడు సబ్ స్టేషన్ నుండి పరారీ అయి మరల 24 గంటలలోపే లొంగిపోయిన ఘటన హిందూపురంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.
లేపాక్షి మండలం కల్లూరులో కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంపై జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. విక్రయదారుడు రామాంజినప్ప కల్తీకల్లు అందిస్తున్నట్లు తెలియడంతో అతడిని అరెస్టుచేసి హిందూపురం సబ్‌స్టేషన్‌లో అప్పగించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్‌కు పంపించేందుకు స్థానిక ఎక్సైజ్ అధికారులు ఏర్పాటు చేస్తుండగా సిబ్బంది నిర్లక్ష్యం వల్ల స్టేషన్ నుండి నిందితుడు పరారయ్యాడు. విషయం తెలుసుకున్న సెబ్ ఇన్‌ఛార్జ్ సిఐ స్వర్ణలత వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ ఇన్‌ఛార్జ్ సిఐ వేణుగోపాల్ శనివారం ఉదయం సబ్ స్టేషన్‌కు చేరుకొని విచారణ చేపట్టారు. మరోవైపు పారిపోయిన నిందితుడు తిరిగి వచ్చి లొంగిపోకపోతే ఆ కల్లుషాపుకు సంబంధించిన వారిపై, ముద్దాయిపై కఠినచర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించడంతో నిందితుడు ఎట్టేకులకు లొంగిపోయాడు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.


నిందితుడు రామాంజినప్ప

# నేడు గ్రాండ్ ఫైనల్

- శ్రీ సత్యసాయి, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఫైనల్‌మ్యాచ్
- చెన్నేకొత్తపల్లి-ఇటుకలపల్లి జట్ల మధ్య తుదిపోరు
- ఆర్డిటి స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు ఫైనల్ మ్యాచ్ ప్రారంభం
- టోర్నీలో పాల్గొన్న 190 జట్లకు ఉచితంగా క్రికెట్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి
- విజేత జట్టుకు లక్షా 20వేలు నగదు బహుమతి




**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో**
గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ సత్యసాయి ఫాదర్‌విన్సెంట్ ఫెర్రర్, డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ తుది అంకానికి చేరుకుంది. ఆదివారం మధ్యాహ్నం గ్రాండ్ ఫైనల్ జరగనుంది. చెన్నేకొత్తపల్లి-ఇటుకలపల్లి జట్ల మధ్య జరిగే తుదిపోరుకు ఆర్డిటి స్టేడియం వేదిక కానుంది. మధ్యాహ్నం 1 గంటలకు మ్యాచ్ ప్రారంభం కాబోతుంది. ఈ టోర్నీలో పాల్గొన్న 190 జట్లకు ఉచితంగా క్రికెట్ కిట్లు పంపిణీ చేయనున్నారు. విజేత జట్టుకు లక్షా 20వేలు,రన్నర్ జట్టుకు 60వేలు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు 30వేలు, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు 15వేల నగదు బహుమతులను అందజేయనున్నారు. మే 23 నుంచి ప్రారంభమైన ఈ టోర్నీ ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు క్రీడాకారులతో పాటు క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. టోర్నీ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు కలగకుండా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించారు. ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు వచ్చే వారందరికీ భోజన సదుపాయం కల్పించనున్నారు.

**అనంతపురం నగరంలో శనివారం ఇస్కాన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా పూరి జగన్నాథ రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభంగా జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని పరవశించి పోయారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన వీధుల గుండా రథోత్సవ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ గౌతమి,జిల్లా పరిషత్ ఛైర్మన్ గిరిజమ్మ,అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు తదితర ముఖ్యులు ఎందరో పాల్గొన్నారు.**





మరిన్ని ఫోటోలు 4లో..

## చంద్రబాబు పరిపాలన కోసం ప్రజలందరూ వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు

### - ఉమామహేశ్వర్‌నాయుడు



బస్సు యాత్రలో పాల్గొన్న టీడీపీ నాయకులు



కళ్యాణదుర్గం టౌన్, జూన్ 24 ప్రభాతవార్త : చంద్రబాబు పరిపాలన కోసం ప్రజలందరూ వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జోన్-5 టిడిపి నాయకులతో కలిసి బస్సు యాత్రలో శనివారం ఉమామహేశ్వరనాయుడు పుట్టపర్తి నియోజకవర్గంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపి ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ప్రజల్లో విస్తృతంగా ఆదరణ లభిస్తోందన్నారు. ఈ మేనిఫెస్టోను చూసి వైసీపీ నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి అన్నారు. ఎక్కడ చూసినా బస్సు యాత్రకు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారు. ఈ ప్రజా ఆదరణ చూసి వైసీపీ పార్టీకి వెన్నులో వణుకు పుడుతోందన్నారు. ఎక్కడ చూసినా టిడిపి మేనిఫెస్టోపైనే ప్రజలందరూ భారీ ఎత్తున చర్చించుకుంటునాన్రన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన 6 పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతాయని ప్రజలందరూ ముక్తకంఠంతో వెలుగెత్తి చాటుతున్నారన్నారు. వైసీపీకి గాలిలో కలిసిపోయే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

## జగనన్న ఆణిముత్యాలు విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

### -జడ్‌పిటీసి ప్రభావతి-ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి



విధ్యార్థులకు మెడల్,పారితోషికం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మముద్రం జూన్ 24 ప్రభాతవార్త, : మండలంలోని బాలయోగి గురుకులంలో జగన్‌అన్న అణిముత్యాలు కార్యక్రమంలో మండల ఉత్తమ ప్రథమ స్థానం సాదించిన విధ్యార్థులను సన్మాన సభను ప్రిన్సిఫాల్ పుష్పావతమ్మ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంను ముఖ్యఅథిథులుగా హాజరైన జడ్‌పిటీసి ప్రభావతమ్మ,ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి సన్మానించి విధ్యార్థులకు మెడల్,పారితోషికం అందించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి ఉత్తమ స్థానం సాదించడంలో పోటీపడి చదవాలని అన్నారు.ఏ ప్రభుత్వం విధ్యార్థులకు ఇన్ని పథకాలద్వారా విధ్యాను ప్రతి పేద విధ్యార్థులకు అందాలన్న నిర్ణయంతో విధ్యార్థులకు అనేక పథకాలద్వారా అందిస్తున్నవాటిని విధ్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శికరాలకు చేరుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు,యంఈఓ ఓభుళపతి,యంఈఓ2 క్రిష్ణానాయక్ తదితరులు పాల్గోన్నారు

## ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తిచేయండి

### -స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

బ్రహ్మనముద్రం జూన్ 24 ప్రభాతవార్త : ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల స్పెషల్ అఫీసర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేపులపర్తి సచివాలయంను తనికీ చేసి ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో మండల అధికారులు,సచివాలయ ఇంజనీయర్‌లతో సమీక్షాసమావేశం నిర్వహించి మండల అభివృద్ధిపై అడిగి తెలుసుకొన్నారు.మండలంలోని ప్రభుత్వ భవనాల స్థితి భవననిర్మాణాంలో లోపాలు భవన నిర్మాణదశను సమీక్షీ ంచి బవనాల నిర్మాణంలో అలసత్వంకు గల కారణాలపై అధికారులతో చర్చించారు అనంతరం ప్రభుత్వ భవనాలు ప్రారంభోత్సవంకు తయారుగావున్న భవాలను వచ్చే వారంలోగా ప్రారంభోత్సవంకు సిద్దం చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం హౌసింగ్ స్థితిని హౌసింగ్ ఏఈని అడిగి తెలుసుకొన్నారు ప్రజలను హౌసింగ్ నిర్మించుకొనేలా అవగాహన కార్యక్రమాలను గ్రామాలలో నిర్వహించాలని తెలిపారు.ఉపాధిహామి పథకం ద్వారా అడిగిన ప్రతి కూలీకి పనులను కల్పించాలని ఎంపిడీకు దాసానాయక్‌కు సూచించారు.ఈ క్యాక్రమంలో తహశీల్దార్ బాలకిషన్,ఏఓ నందకిషోర్,యంఈఓ ఓబుళపతి,తదితరులు అధికారులు పాల్గోన్నారు

## మాజీ సర్పంచును పరామర్శించిన వైకాపా నాయకులు



మాజీ సర్పంచును పరామర్శిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త : మండల పరిధిలో గంగవరంలో మాజీ సర్పంచు నంజుండప్పను వైకాపా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. మాజీ సర్పంచు నంజుండప్పకు కొన్ని నెలల నుంచి ఆరోగ్యం బాగోలేదని తెలుసుకుని మండల నాయకులు అతని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తిగా ఆరోగ్యం కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, కరుణాకర్, ఉప సర్పంచు పాతన్న, గంగవరం ఎంపిటిసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుపాళ్యం పంచాయితీలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం

### - తీన్మార్ సర్పంచు పెరుగు తిమ్మరాజు



జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు, జూన్ 24 ప్రభాతవార్త : వంన ముఖ్యమంత్రి జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజలకు మరింత దగ్గరగా జగనన్న సురక్ష కార్యక్రమం శెట్టూరు మండలం పెరుగుపాళ్యం పంచాయితీలో మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు స్థానిక సర్పంచు ఆధ్వర్యంలో ఎమ్మార్రో, డిప్యూటీ ఎమ్మార్వో పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమం గూర్చి సచివాలయంలో వాలెంటీర్లకు, సచివాలయం సిబ్బందికి తెలియజేశారు. ఇందులో భాగంగా 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగా అందివ్వడం జరుగుతుంది. వాలెంటీర్లుప్రతి ఇంటికీ వెళ్లిప్రజలకు కావాల్సిన సేవలు ఉచితంగా అందివ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ సచివాలయం సిబ్బంది, గృహ సారధులు, కన్వీనర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## త్వరలో పశువైద్య శాలను పూర్తి చేయాలి

### - అనంతపురం ఎంపి రంగయ్య



ఎంపి రంగయ్యను సన్మానిస్తున్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప

బెలుగువ్ప, జూన్ 24 ప్రభాతవార్త : మండలకేంద్రంలో శనివారం అనంతపురం ఎంపి రంగయ్య పశువైద్యశాలను త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి రంగయ్య మాట్లాడు తూ.. ఈ పశువైద్య శాలకు ఎంపి నిధుల నుంచి 20 లక్షలు మంజూరు అయ్యాయని, తక్కువ వస్తే మరల నిధులు అందిస్తామని తెలిపారు. పశువైద్య శాల గురించి నాలుగు సంవత్సరాల నుంచి పడిపోయింది. అందు కోసం పూర్తిగా శిథిలావస్తగా ఉన్నప్పుడు సందర్శించానని, కావున నిధులు మంజూరు చేయించి పూర్తి చేయిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచు పాతన్న, రాము, వైఎస్ఆర్‌సిపి మండలకన్వీనర్ శ్రీనివాసులు, కరుణాకర్ పాల్గొన్నారు.

## ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు



బొమ్మనహాళ్, జూన్ 24 ప్రభాతవార్త : మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్ర మైన ఆంజినేయస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. స్వామివారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వెండి కవచం సువర్ణ కిరీటం, తమలపాకుల పూలతో అందంగా అలంకరించి వేదమంత్రాలతో పూజ లు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కమిటీ ఆధ్వర్యంలోఉచిత ప్రసాదం ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీ ఛైర్మన్ రామాంజినేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్పంచు పరమేశ్వర అర్చకులు అనిల్‌స్వామి, మాజీ ఆలయ ధర్మకర్తలు పొన్నూరుస్వామి, శాంతయ్య, ఆలయ సిబ్బంది ఓపన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జన జాగృతి సభకు తరలి రండి

### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామంజి



రామంజి

కంబదూరు,జూన్ 24,ప్రభాతవార్త: ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వ్యవస్థాపకులు ఉసురుపాటీ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జులై 7న విజయవా డలో జరిగే జన జాగృతి మహా సభకు ఎమ్మార్పి ఎస్ ప్రజా సంఘాలు తరలి రావాలని కంబదూ రు మండలం ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు రామంజి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి ఒక్క ఎమ్మార్పిఎస్ నాయకులు ఈ సభలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ కోసం పాటుపడాలని ఆయన పేర్కొన్నారు.

## గుత్తిలో గృహ సంపర్క్ కార్యక్రమం



గృహ సంపర్క్ కార్యక్రమం నిర్వహిస్తున్న బిజెపి నేతలు

గుత్తి, జూన్ 24 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఆదేశలా మేరకు మండల అధ్యక్షులు బలకానారాయ ణరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకుడు, ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్సరాల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం గురించి గృహ సంపర్క్‌లో భాగంగా గుత్తి టౌన్ కొత్తపేట వెంకటేశ్వర స్వామి టెంపుల్ తాడిపత్రి రోడ్డులో ఇంటికి, దుకాణాలకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు ఉచిత బియ్యం, కరోనా వ్యాక్సిన్,జాతీయ రహదారులనిర్మాణం, ఆపరేషన్ గంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, కిసాన్‌సామ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రధానమంత్రి స్వానిధి పథకం ప్రధానమంత్రి జగన్‌ధన్ యోజన జలజీవన్ గృహాలకు మంచి నీటి కొళాయి కనెక్షన్ ముద్ర యోజన ఉపాధి కల్పన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమానికి మ ఉఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనాథ్‌రెడ్డిలు విచ్చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, డిబి రంగరాజు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బిసి వెకటప్ప, ఓబిసిమోర్చాజిల్లా కార్యదర్శి జెఎం మాణిక్యం, యువ నాయకుడు ఆకుల శ్రీనివాసులు, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బాబయ్య, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు అప్పాల రంగస్వామిరెడ్డి, మండల అధ్యక్షుడు పూజారి ఉప్పలప్ప, టౌన్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు వాసా గగారిన్, ఓబిసి టౌన్ అధ్యక్షులు మాణిక్యమాచారి, బిజెవైఎం టౌన్ అధ్యక్షులు జనార్ధన్, మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ, ప్రసాద్, మండల కార్యదర్శిలు నాగేపల్లి లక్ష్మయ్య, నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు, బొలెరో ఢీ

### ఇద్దరు వ్యక్తులు మృతి



చికిత్స కోసం తరలిస్తున్న దృశ్యాలు



చిలమత్తూరు, జూన్ 24, ప్రభాతవార్త : మండల పరిధి లోని టేకుకోడు ఎవిఆర్ఎన్ గురుకుల విద్యాలయం క్రాస్ సమీపాన వద్ద గల కూడలి వద్ద శనివారం ఉదయం కారు, బొలేరో ఢీ కొన్న ప్రమాదంలో పాతచామలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం టేకులోడు స్కూల్ క్రాస్ వద్ద హిందూపురం వైపు నుండి బొలేరో పికప్ వాహనము చిలమత్తూరు వైపు క్రాస్ చేస్తుండగా కొడికొండ చెక్‌పోస్టు వైపునుండి లేపాక్షి వెళ్తున్న ఫార్చునర్ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొలేరోలోని పాత సామలపల్లికి చెందిన మధు అక్కడిక్కడే మృతిచెందాడు. మిగిలిన ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందతూ అదే గ్రామానికి చెందిన శంకర్‌రెడ్డి మృతిచెందాడన్నారు. బొలెరో డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారన్నారు. పార్చునర్ వాహనంలో నలుగురికి గాయాలు కాగా, వారికి హిందూపురం ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## మంచి ఆహారంతోనే ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేశవులు

హిందూపురం టౌన్, జూన్ 24, ప్రభాతవార్త : మంచి ఆహారంతో నే ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ చిన్నపిల్ల ల వైద్యుడు కేశవులు అన్నారు. శనివారం పూలకుంటలోని లోటస్ పాఠశాలలో విద్యార్థు లకు ఆహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత చిన్నపిల్లల వైద్యులు సమైక్య అధ్యక్షుడు డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ రేఖ హరీష్‌లు అన్‌లైన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మన ఆహార అలవాట్లలో మార్పులు గమనిస్తున్నాం. సాంప్రదాయ ఆహారానికి దూరమై జంక్‌ఫుడ్‌లకు దగ్గరవుతున్నామని దీని ద్వారా అనారోగ్యాలను కొని తెచ్చుకుంటున్నామని, దీని వల్ల చిన్న వయస్సులోని బిపి, చక్కర వ్యాధి, గుండె జబ్బులు సంభవిస్తున్నాయన్నారు. మంచి ఆరోగ్యం కోసం అలవాట్లను మార్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామచంద్రరావు, సుప్రవీన్, హరీష్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష షెడ్యుల్ విడుదల

కంబదూరు,జూన్ 24,ప్రభాతవార్త: ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు,ప్రభుత్వం ప్రవేశ పుడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్ళడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అధికారులు పేర్కొన్నారు.ఈ మేరకు కంబదూరు మండలం జగన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన షెడ్యుల్‌ను గ్రామ సచివాలయాల వారీగా ఎంపీడిఓ సుధాకర్ రాజు శనివారం విడుదల చేశారు.జులై 1వ తేది నుండి 20వ తేది వరకు ఆయా సచివాలయాల పరధిలో జగనన్న సురక్ష కార్యక్రమంపై స్పెషల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.మండలంలోని వాలంటీర్లంతా సర్వే ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు.

## తెదేపా గెలుపును ఎవరూ అడ్డుకోలేరు -సంగాసుధాకర్

పుట్టపర్తిరూరల్, జూన్ 24, ప్రభాతవార్త రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సంగా సుధాకర్ పేర్కొన్నారు. శనివారం జోన్-5 భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం సైకో పాలనతో అన్ని వర్గాల ప్రజలు సతమతమౌతున్నారన్నారు. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలతో ఒక వైపు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఈ ముఖ్యమంత్రి ఇసుక, మద్యం ద్వారా పేదల నడ్డివిరుస్తున్నారని మండిపడ్డారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో సూపర్-6 పథకాలకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తోందని, ప్రస్తుత రాక్షస పాలన నుండి విముక్తి పొందేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు తిరుగులేని మెజారిటీతో పట్టం కట్టి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు శ్రమించండి

### - జిల్లా బీజేపీ కార్యకర్తల సభలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నళిన్‌కుమార్‌కటీల్



బళ్లారిలో బీజేపీ కార్యకర్తల సభను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న అధ్యక్షుడు నళిన్‌కుమార్‌కటీల్

బళ్లారి, జూన్24, ప్రభాతవార్త ; వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్తలు, పదాధికారులు, నాయకులు శ్రమించాలని, ఇప్పటి నుంచే భారత ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్సరాల సాధనలు జనబాహుళ్యంలోకి తీసుకెళ్లి ప్రజలకు తెలపాలని, తద్వారా బీజేపీకి ఓటువేసి గెలిపించేలా జాగృతి కల్పించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నళిన్‌కుమార్‌కటీల్ పిలుపునిచ్చారు. భారతీయ జనతాపార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారంనాడు స్థానిక బసవభవన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సదస్సులో నిరుపేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ చేసిన కృషి, సాధించినతీరు, ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, తప్పనిసరిగా బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో ఓటువేసి గెలిపిస్తారన్న విశ్వాసం ఉన్నదన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి, విమానాలు, రవాణా, రైలు యోజనలు, దేశం ప్రగతిబాటలో నడవడానికి ప్రధాన కారకుడైన నరేంద్రమోదీ విశ్వవ్యాప్తంగా ప్రజల నుంచి అభినందనలు అందుకుంటున్న మహావ్యక్తి అని చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్రంలో ఎన్నో రోజులు పాలన సాగించదని, త్వరలోనే ఈ ప్రభుత్వం కుప్పకూలి పోతుందని చెప్పారు. సేడం మాజీ ఎమ్మెల్యే బసవరాజ్‌పాటిల్ మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో ఆర్టికల్ 375 తొలగిస్తే రక్తపాతం జరుగుతుందని కాంగ్రెస్ అపప్రచారం చేసిందని, ఇప్పుడు అక్కడ ఏమి జరిగిందని ప్రశ్నించారు. బీజేపీ అంటే అధికారం కోసం అర్రులుచాచే పార్టీ కాదని, అనేక తత్వసిద్ధాంతాలు కలిగి ప్రజలకు సురక్షిత పాలన అందించే పార్టీ అని తెలిపిన ఆయన, కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ చుట్టూ జైలుకెళ్లి వచ్చిన వారు ఉన్నారని, రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ఉంటే నేడు ప్రపంచానికి పెద్దన్నగా ఉన్న అమెరికా ప్రధాని మోదీకి నేతృత్వం వహించి భారతదేశానికి అండగా నిలిచే ధైర్యం నింపారని చెప్పారు. 140 కోట్ల జనాభా కలిగిన భారత ప్రధాని నరేంద్రమోదీని ప్రపంచంలోని 80 దేశాలు మెచ్చుకుంటున్నాయని చెప్పారు. సభలో సిరుగుప్ప మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.సోమలింగప్ప తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంలో బీజేపీ నాయకులు రేణుకాప్రసాద్, మాలికయ్యగుత్తేదార్, ఎంపీ వై.దేవేంద్రప్ప, ఎమ్మెల్సీ శశీల్‌నమోషీ, ఎం.రాజేంద్ర, ఎంపీ సుమ, మాజీ ఎమ్మెల్యే టి.హెచ్.సురేష్‌బాబు, ఎస్.గురులింగన్నగౌడ, కె.ఎ.రామలింగప్ప, ఎర్రంగళి తిమ్మారెడ్డి, బుడా మాజీ అధ్యక్షుడు మారుతీప్రసాద్, చంద్రశేఖర్‌పాటిల్, పార్వతిఇందూశేఖర్, డా.వెంకట్‌మహిపాల్, నూర్‌బాషా తదితర ఐదు క్షేత్రాల బీజేపీ కార్యకర్తలు, పదాధికారులు, ఆరు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ధర్మవరం,జూన్ 24,ప్రభాతవార్త: ప్రజా సమస్యలను గడప గడప అనే కార్యక్రమంలో పరిష్కరించడమే ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణం లోని ఐదవ వార్డులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నా రు.ఇంటింటా తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తదుపరి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సం క్షేమ పథకాల యేక్క లబ్దిని కూడా వివరించడం జరిగింది.వార్డు ప్రజలు పలు సమస్యలను తెలుపుతూ లో వోల్టేజీ సమస్య ఉందని,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే గంటల తరబడి అయినా తిరిగి మాకు విద్యుత్ రావడం లేదని,ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని ఎమ్మెల్యేకు వివరించారు.ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ వార్డులో ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాల్సిందిగా విద్యుత్ అధికారులను వారు ఆదేశించారు.ఈ ట్రాన్స్ఫరంతో మీ లోవోల్టేజీ సమస్య తీరుతుందని వారు తెలిపారు.తాను ప్రజలకు ఇచ్చిన హామీల్లో వార్డులలో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని,త్వరలోనే అన్ని పూర్తి అవ్వడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన పేదలందరికీ సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను అందిచడం జరిగిందన్నారు.ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతము నిలబెట్టుకున్నారని,దీంతో పేద ప్రజల మన్ననలు పోందడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు తప్పక అవగాహన ఇవ్వాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కాచర్ల లక్ష్మి,వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి,పునుజూరు నాగరాజు,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న,వివిధ విభాగాల అధికారులు,సచివాలయ సిబ్బంది,వార్డు కౌన్సిలర్ లాలే నాయక్,వార్డు ఇంచార్జ్ దాసు నాయక్ తదతరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎమ్మెల్యే స్టిక్కర్‌తో హాల్‌చల్

### - గంజాయి మత్తులో వ్యక్తిపై దాడి
### - పోలీసుల అదుపులో ఐదుగురు నిందితులు
### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జూన్ 24, ప్రభాతవార్త గంజాయి మత్తులో నకిలీ ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకొని వాహనం నడుపుకుంటూ ఓ వ్యక్తిపై దాడి చేసిన ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలయజేశారు. శనివారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ, శుక్రవారం రాత్రి ముదిగుబ్బ మండలం కాకతీయ రెస్టారెంట్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ఉదయం 05:30 గంటలకు రాబడిన సమాచారం మేరకు నైట్ బీట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ (హెచ్‌సి-1674) ఎం.నరసింహామూర్తి తనసిబ్బందితో పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎపి 09 సిహెచ్ 2373 ఇన్నోవా వాహనంలో ఎమ్మెల్యే స్టిక్కర్ అంటించుకొని ప్రక్కకు తిప్పుకొని వెళుతున్న సమయంలో అందులో 5 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అనంతపురం పట్టణంకు చెందిన ఎ1 యలమకుమరి నాగభాస్కర్, బిన్నఫరీద్ అలియాస్ షేక్ ఫరీద్, దాసరికార్తీక్, మెట్లదీపక్ అలియాస్ దిలీప్, గరిటికాళ్ళ కార్తిక్ లు మొదటి నుండి స్నేహితులని, వీరు సదరు వాహనంకు రవాణ శాఖ, పోలీస్ శాఖ, టోల్ ప్లాజాల దగ్గ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో నకిలీ ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకొని చలామణి అవుతున్నారన్నారు. అయితే శుక్రవారం వారి పాతపరిచయం ఉన్న అన్నమయ్య జిల్లా మొలకల చెరువుకు చెందని జావిద్ వద్ద ఒక్కొక్కరు రూ.600లచొప్పున చెల్లించి 20 గ్రాముల చొప్పున గంజాయిని కొనుగోలు చేసి సేవించడం జరిగిందన్నారు. అనంతపురం వైపు వస్తుండగా, కాలసముద్రం సమీపంలో స్కూటర్‌పై వెళుతున్న వ్యక్తిని ఆపి కొట్టడంతో పాటు అతని వద్ద నుండి ఎ1 యలమకూరి నాగభాస్కర్ తన ఫోన్ పే నెంబర్‌కు రూ.3 వేలను ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడన్నారు. అనంతరం మధ్యాహ్నం సుమారు 2:00గంటల సమయంలో ముదిగుబ్బ పట్టణంలో అతివేగంగా కారు నడుపుతో ఆటోను డీకొట్టడం వల్ల ఒక వ్యక్తి గాయపడ్డాడన్నారు. ఇక ఇలాగే అనంతపురం వెళితే దొరికిపోతామని భయపడి దొరిగిల్లు రహదారివైపు వెళుతూ అక్కడక్కడ మల్లేపల్లి, టిఎన్ పాలెం గుండా తిరుగుతూ రాత్రి సమయంలో ఎవరూ గుర్తుపట్టరని అనంతపురం వైపు వెళుతుండగా ముదిగుబ్బ పోలీసులు పట్టుకోవడం జరిగిందని ఎస్పి వివరాలు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులకు సంబంధించి స్టిక్కర్లు వేసుకొని వాహనాలు నడపడం నేరమని, ఇలా ఎవరైనా చేస్తే చట్టపంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.

## బస్సు యాత్ర మొదలుకాగానే వైసీపీలో వణుకు పుట్టింది

**మొదటి పేజి తరువాయి....** ఈ నెల 26వ తేదిన బస్సు యాత్ర రాప్తాడు నియోజకవర్గంలోని ప్రవేశిస్తుందని తెలిపారు. ఒకరోజుపాటు జరిగే బస్సు యాత్రలో నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఎంత వెనుకబడిందో వివరిస్తామని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి కూడా వివరిస్తామని చెప్పారు. నాలుగేళ్లలో రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఎంతో వెనుకబడిందని ఈ సందర్భంగా పరిటాల సునీత విమర్శించారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో కానీ, రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కానీ, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కానీ అభివృద్ధి కనిపించలేదని అన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నాయని ఈ విషయాన్ని గమనించిన టిడిపి అధినేత చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ప్రకటించారని తెలిపారు. ఇప్పటికే ఈ మేనిఫెస్టో గురించి ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం చంద్రబాబు ఆరు అద్భుతమైన పథకాలను తీసుకొచ్చారని వివరించారు. వీటిని జనంలోకి తీసుకెళ్లి వివరిస్తామని సునీత స్పష్టం చేశారు. మేము బస్సు యాత్ర చేపట్టగానే వైసీపీ నాయకుల్లో వణుకు పుట్టిందని, యాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రజల కోసం చేస్తున్న యాత్ర అని ప్రతి ఒక్కరూ తరలివచ్చి దీనిని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సునీత విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికీ పథకాలు అందాలన్నదే సీఎం జగన్ సంకల్పం

- నగర మేయర్ మహ్మద్ వసీం



జగనన్న సురక్ష పథకం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త**

అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలు.. సేవలు అందుకోలేని స్థితిలో ఉండిపోరాదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లాలని నగర మేయర్ మహ్మద్ వసీం సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని 18వ డివిజన్‌పరిధిలోని గుల్జార్ పేటలోని 25, 26 సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష సర్వే కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ రమణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులై ఉండి సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందని లబ్దిదారుల గుర్తింపునకు జరుగుతున్న సర్వే ప్రక్రియను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మ ఏయర్ వసీం మాట్లాడుతూ.. అర్హత ఉండి ఏ ఒక్క లబ్దిదారుడు సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు అన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. పారదర్శకంగా ప్రతి ఇంటిని సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ముంతాజ్ బేగం, కమల్ భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి నాయకులు దాదు, ఖాజా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త**

సిఐటియు నిర్మాత, కార్మికోద్యమ నేత అమరజీవి కామ్రేడ్ పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రక్తదాన శిభిరం 27/6/2023వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు అనంతపురం నగరంలో ఉపాధ్యాయ భవనంలో జరుగుతుందని శనివారం గణేనాయక్ భవనంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. రక్తదానం మన సామాజిక బాధ్యత మనం చేసే రక్తదానం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుంది. అదే సమయంలో రక్తం అందక ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కార్మిక సోదరి సోదరా మన బాధ్యతగా ప్రజలకు సేవ చేయడం కోసం జరుగుతున్న ఈ రక్తదాన శిభిరంలో వేలాదిగా పాల్గొని రక్తదానం చేద్దాం ప్రజల ఐక్యతను కాపాడుదాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.నాగమణి, నగర కార్యదర్శి వెంకట్ నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ భీమా పంపిణీ



వైఎస్ఆర్‌భీమాను అందిస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

**శింగనమల, జూన్ 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన ఆటో కార్మికుడు నాగమసూదయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం నాగమసూదయ్య కుటుంబానికి వైఎస్ఆర్ తక్షణ భీమా కింద రూ.10వేలు నగదును సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పంపిణీ చేశారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, సోషియల్ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర, సచివాలయ పోలీస్ హారిక, వైఎస్ఆర్‌సిపి నాయకులు లక్ష్మినారాయణ, డా.శివశంకర్‌రెడ్డి, బాలాంజినేయులు, భాస్కర్‌రెడ్డి, వడ్డే పెద్దన్న, బోయ నాగరాజు, నాగన్న, వీరాంజినేయులు, వాలెంటీర్లు శివప్రసాద్, అనిల్‌కుమార్ యాదవ్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ తక్షణ భీమాకింద 10వేలు అందించామని, త్వరలోనే 90వేలు అకౌంట్‌కు నగదుజమా అవుతుందని తెలిపారు.

## డిసిఓను కలిసిన దళిత, విద్యార్థి సంఘాలు



డిసిఓకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దళిత, విద్యార్థి సంఘాలు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ మురళీకృష్ణని శనివారము ఏపి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మందల శాంతకుమార్, అప్పా టీం జిల్లా అధ్యక్షులు ఓబుళపతి, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు మండల పక్కీరప్ప, ఏపి ఎమ్మార్పిఎస్ తాలూకా అధ్యక్షులుపాలవాయి సుధాకర్, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు సురేష్, వన్నూరు స్వామి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెండు రోజుల్లో ఐపిఎఫ్‌లను బిగించండి

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

జిల్లాలోని నాడునేడు ఫేస్-1 కింద పనులు పూర్తయిన 534 పాఠశాలలకు శాంక్షన్ చేసిన 1595 ఐఎఫ్‌పిలకు గాను ఇప్పటికీ అనంతపురం, బెలుగుప్ప, డీహీరేహాల్, గుంతకల్లు, తాడిపత్రి, ఉరవకొండ మండలాలలోని 46 పాఠశాలలో సరఫరా చేసిన 528 ఐఎఫ్‌పిలందు ఇప్పటి వరకు 369 ఐఎఫ్‌పిలను తరగతి గదులలో బిగించడం జరిగింది. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రజుల్లో బిగించడం పూర్తవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సంబంధిత ఉప విద్యాశాఖ అధికారులు,మండల విద్యాశాఖ అధికారులపై పాఠశాలలను ప్రత్యేకంగా మానిటర్ చేసి అన్ని తరగతి గదులకు విద్యుత్ సౌకర్యాన్ని వెంటనే కల్పించవలసిందిగా కోరారు. గత విద్యా సంవత్సరం బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులు అందజేయబడ్డ ప్రతి విద్యార్థి తమ యొక్క ట్యాబును సక్రమంగా వినియోగించుకునేటట్లు నిరంతర పర్యవేక్షణ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ విషయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు.

### లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు

## రైతులకు తిరిగి స్వాధీనం చేయాలి

-రహస్య ఒప్పందాలతో హబ్ భూముల్లో దోపిడి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో**

సత్యసాయి జిల్లా లేపాక్షి నాలెడ్జ్ హబ్ బూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి రైతులకే అప్పగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డితో కలిసి జగదీష్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల్లో సైన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలు ఏర్పాటు అవుతాయని, వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయని నమ్మబలికి రైతుల సాగు భూములతోపాటు ప్రభుత్వ భూములు సైతం ఇందూ సంస్థకు కట్టబెట్టారని గుర్తు చేశారు. నేడు ఆ భూముల్లో ఎలాంటి టెక్నాలజీ సంస్థలు ఏర్పాటు చేయకపోగా 8844 ఎకరాల భూములను ఇందూ సంస్థ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి తీసుకున్న 4,189 కోట్ల రూపాయల రుణాలు సైతం ఎగవేశారని మండి పడ్డారు. సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఏపిఐఐసి భూములను రహస్య ఒప్పందాలతో దోపిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్సిఎల్టిలో సీఎం భాగోతం బట్టబయలైందన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి రైతులు, ప్రభుత్వ భూములను ఇందూ సంస్థకు కట్టబెట్టి దోపిడి చేశారని ఆరోపించారు. భూముల వ్యవహారం సిపిఐ దర్యాప్తులోఉండడంతో వేలం వేయిస్తున్నట్లు నమ్మించి 20వేల కోట్లరూపాయల భూమిని సిఎం మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి కుమారుడు బిడి ంగ్‌లో పాల్గొని స్వాధీనం చేసుకున్నాడని మండిపడ్డారు. అనంతపురం జిల్లాకార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. పరిశ్రమల పేరుతో రైతులను నిలువు దోపిడిచేస్తున్నారని వైసీపీ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. లేపాక్షి నాలెడ్ హబ్ పేరుతో భూములు కొనుగోలు చేసి పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా బ్యాంకుల్లో తాకట్టు పెడుతూ రైతులను, నిరుద్యోగులను మోసం చేశారని ప్రభుత్వంపై మండి పడ్డారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ మాయ అధికంగా జరుగుతోందన్నారు. పరిశ్రమల పేరుతో జిల్లా వ్యాప్తంగా అతి తక్కువ ధరకు భూములు సేకరించి ఒక్కపరిశ్రమ కూడా నిర్మించలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు నాగరాజు, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష... ప్రజలకు రక్ష

- విద్యాసలహాదారుడు సాంబశివారెడ్డి



సమావేశంలో మాట్లడుతున్న ఆలూరి సాంబశివారెడ్డి

**బుక్కరాయసముద్రం జూన్ 24 ప్రబాతవార్త**

జగనన్న సురక్ష ప్రజలకు రక్ష అర్హతే ప్రమాణికంగా సంక్షేమం సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు సంతృప్త స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదదిలోని చెన్నంపల్లి గ్రామంలో ప్రభుత్వ సేవలు,పథకాలతో వాలంటీర్లు,గృహసారథులు.ప్రభుత్వ ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు నేరుగా పేద లబ్దిదారుల దగ్గరకు వెళ్లడమే జగనన్న సురక్ష కార్యక్రమన్నారు.దీని పై గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరిగింది ఇంకాఅర్హులైన ఏ ఒక్కరూ లబ్ది పొందకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశ్యంతో కుల,మత వర్గ పార్టీలకు అతీతంగా లంచాలకు వివక్షకు తావులేకుండా పథకాలు అందించడమే నన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ఎలాంటి చార్జీలు లేకుండ ఉచితంగా అందించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.జూలై 1 నుంచి సచివాలయం వద్ద నాలుగు వారాల పాటు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల వినతులను పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజి ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, రమణరెడ్డి,ఎంపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్,ఎంపిడిఓ విజయ భాస్కర్, జెసీఎస్ కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,వైస్ ఎంపీపీ2 సాకేలక్ష్మినారాయణ ,బుల్లే నారాయణస్వామి, రంగా, వాలంటీర్లు, గృహసారథులు తదితిరులు పాల్గొన్నారు.

## ముగిసిన బోధన శిక్షణ తరగతులు



శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టి నిర్వహించిన ఇంగ్లీషు మీడియంలో బోధన-శిక్షణా తరగతులు నేటితో ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 18 ఎన్ఆర్‌సి కేంద్రాలలో, 3 బ్యాచ్‌లలో, ప్రతి బ్యాచ్‌కు 6 రోజులపాటు ప్రభుత్వ కళాశాలల్లోపని చేస్తున్న అధ్యాపకులకు తమ సబ్జెక్టులను ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు ఉపయుక్తమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమాల ముగింపు కార్యక్రమంలో, ఆన్‌లైన్ ద్వారా తన సందేశాన్ని వినిపిస్తు, కళాశాల విద్యాకమిషనర్ డా.పోలా భాస్కర్, అధ్యాపకులు తాము పొందిన ఈ శిక్షణను తమ బోధనలో మిళితం చేసి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో ఇంకా ఉన్నతంగా బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకనుగుణంగా అధ్యాపకులు తమ బోధనా పద్దతులను అభివృద్ధి పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎన్ఆర్‌సి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పిసి.లక్ష్మికాంత్, మాస్టర్ ట్రైనర్స్ డా.జి.రంగనాథ్, డా.రాజు, డా.ఎంఎన్. బృంద, మదుసూధన్, ప్రతాప్‌రెడ్డి, జెకెసి మెంటర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

డా॥ బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మహిళా అభ్యాసన సహజ కేంద్రం బిఎ, బికాం, బిఎస్సీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనాయి. మహిళా అబ్యసన సహాయ కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.లక్ష్మి రంగయ్య ఒక ముఖ్య ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇతర వివరాలకు 08554-245908, 9490121294లో సంప్రదించగలరని తెలియజేశారు.

## పేదలకు బాసటగా వైఎస్ఆర్ భీమా

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



వైఎస్ఆర్‌భీమాను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జూన్ 24ప్రభాతవార్త**

కుటుంబ పెద్ద మరణిస్తే ఆయా కుటుంబాలకు వైఎస్ఆర్ భీమా బాసటగా నిలుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని సోమ్‌నాథ్‌నగర్‌కు చెందిన షేక్‌వలి బాషా, ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. మృతుని కుటుంబానికి ప్రమాధ భీమా కింద వైఎస్ఆర్ భీమా ద్వారా రూ.5లక్షలు మంజూరు అయింది. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా శనివారం బాధిత కుటుంబానికి రూ.5లక్షల నగదును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబ పెద్ద మరణిస్తే వారి జీవనాధారం ఇబ్బందికరంగా మారకూడదన్న ఉద్దేశ ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌భీమా పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు, సహజ మరణం అయితే రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తూ ఆయా కుటుంబాలకు ఆర్థికంగా ఆసరాగా నిలుస్తున్నారన్నారు. షేక్‌వలి బాషా కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారి కుమార్తెలతో ఎమ్మెల్యే అనంత వారిచదువుల గురించి ఆరాతీశారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ దుర్గాదేవి, డివిజన్‌నేత రామచంద్రతో పాటు సచివాలయ సిబ్బంది, భీమామిత్రలు, వైసీపీనేతలు పాల్గొన్నారు.

## క్లస్టర్స్ వారీగా హాస్టల్స్, రెసిడెన్సియల్ స్కూల్స్ పర్యవేక్షణ

అనంతపురం జిల్లా సోషల్ వేల్ఫేర్ జేడీ మదుసూధన్‌రావు



అధికారులతో మాట్లాడుతున్న జేడీ మదుసూధన్‌రావు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

నగరంలోని జిల్లా సోషల్ వేల్ఫేర్ కార్యాలయంలో శనివారం జేడీ మదు సూధన్‌రావు తన ఛాంబర్‌లో అన్ని సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ...తాజాగా వచ్చిన జీవో ప్రకారంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ పైలట్ కింద అన్ని హాస్టల్స్, రెసిడెనియల్ స్కూల్స్‌ను పర్యవేక్షణ చేయడానికి క్లస్టర్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒక క్లస్టర్‌కు ఏఎస్‌డబ్ల్యూవో లేదా ఏబీసీడబ్ల్యూవో లేదా డిటిడబ్ల్యూవో పర్యవేక్షణ చేస్తారన్నారు. క్లస్టర్ వారీగా హాస్టల్స్, రెసిడెనియల్ స్కూల్‌ను మ్యాపింగ్ చేసి పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ఉన్నతాధికారులు ఒక సమావేశం నిర్వహించి ఎప్పటి నుంచి క్లస్టర్స్ వారీగా పర్యవేక్షణ చేయాలన్నది నిర్ణయిస్తారన్నారు. ఒక క్లస్టర్‌లోని అన్ని హాస్టల్స్‌కు సంబంధించిన బడ్జెట్ ఆ అసిస్టెంట్ వేల్ఫేర్ ఆఫీసరుకే వస్తుందన్నారు. రెసిడెనియల్ స్కూల్స్‌కు సంబంధించి వారి స్కూల్స్‌కే బడ్జెట్ వస్తుందన్నారు. కానీ పర్యవేక్షణ మాత్రం అసిస్టెంట్ వేల్ఫేర్ ఆఫీసరు చేస్తారన్నారు. అనంతపురం పట్టణంలో అన్ని హాస్టల్స్, రెసిడెన్సియల్ స్కూల్స్ 25కి పైగా ఉండటంతో రెండు క్లస్టర్లుగా వేరు చేసి ఒక ఏఎస్‌డబ్ల్యూవో, ఒక ఏబీసీడబ్ల్యూవోకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఆ విధంగా అన్ని హాస్టల్స్, అన్ని రెసిడెన్సియల్ స్కూల్స్‌ను మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూవో అన్నాదొరై, బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి, మైనార్టీ వేల్ఫేర్ జిల్లా అధికారి మహమ్మద్ రఫీ, డా.బి.ఆర్ గురుకుల విద్యాలయాల సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి, డీడీ ఆఫీస్ పర్యవేక్షకులు రవికాంత్, ఏఎస్‌వో రాజేష్, సీనియర్ అసిస్టెంట్ ఫణీంద్రనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు విలువ చేసే భూములు కబ్జాకు గురవుతున్నాయ్..

- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో**



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం రూరల్ పరిధిలోని కామారుపల్లి రెవెన్యూ పొలంలో భూ కబ్జా యదేచ్ఛగా సాగుతోందని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జాఫర్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 28లో సబ్ డివిజన్ చేసి 14 కోట్లు విలువ చేసే 29 ఎకరాల 54 సెంట్ల భూమిని అధికారులే వైసీపీ నాయకులకు కట్టబెట్టారని ఆరోపించారు. ఇటీవల కబ్జా భూమిపై గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చినా జిల్లా కలెక్టర్ స్పందించక పోవడం బాధాకరమన్నారు. శోతీయం భూముల్లో ప్రైవేట్ వ్యక్తులకు పట్టాలు ఎలా ఇస్తారని రెవెన్యూ అధికారులను సూటిగాప్రశ్నించారు. రూరల్ పరిధిలోని భూములను వైసీపీ నాయకులే యదేచ్ఛగా కబ్జా చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించారు. కామారు పల్లి పొలంలో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలివ్వాలని జాఫర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.

## జగనన్న సురక్ష పథకం ద్వారా సమస్యల పరిష్కారం కోసం సచివాలయాల సందర్శన

- ఎంపిడిఓ నిర్మలాకుమారి



**శింగనమల, జూన్ 24 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న జగన్న సురక్ష పథకం ద్వారా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 1వ తేది నుంచి 25వ తేది వరకు మండల పరిధిలోని అన్ని సచివాలయాల సందర్శన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగన్నన సురక్ష పథకాన్ని ఈ నెల 23న ప్రారంభించారని, జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగన్నన సురక్ష పథకం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పిస్తూ గ్రామ సచివాలయాల్లో ఒక రోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు 11 రకాల ఉచిత సేవలు అందిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. మండల పరిధిలోని 13 గ్రామ సచివాలయాల్లో అందరి అధికారులు హాజరు కావాలని 1వ తేది ఆకులేడు-1, 2, 4వ తేది పెరవలి, 6వ తేది జులాకాలువ, 7వ తేది బండమీదపల్లి, 13వ తేది ఉల్లికల్లు, 11వ తేది సోదనపల్లి, 15 సలకం చెరువు, 14వ తేది వెస్ట్ నర్సాపురం, 20వ తేది కల్లుమడి, 18 శింగనమల, 22 తరిమెల, 25 రాచేపల్లిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున పంచాయితీ కార్యదర్శిలు సదరు నిర్ణయించిన తేదీల మేరకు ముందు రోజే గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు సమాచారం అందించాలని ఆమె పేర్కొన్నారు.

### జగనన్న సురక్ష పథకంతో

## ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ

- పేదలకు మేలు చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యం,
- ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న సర్పంచ్,అధికారులు.

**అనంతపురం రూరల్, జూన్24ప్రభాతవార్త:**



జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలకు తెలుపుతున్న సర్పంచ్,అధికారులు.

జగనన్న సురక్ష పథకంతో ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు మరింత చేరువ కావడం జరుగుతుందని కాటీగానికాల్వ సర్పంచ్ శాలక శారద ఆదినారాయణరెడ్డి, ఎంపిపి వరలక్ష్మి,అధికారులు వై.పుల్లయ్య,వెంకటస్వామి, తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమంపై కాటీగానికాల్వ సచివాలయంలో సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి అధ్యక్షతన శనివారం సచివాలయ కన్వీనర్లుకు,గృహ సారధులకు,వలంటర్లీతో సమావేశం అధికారులు నిర్వహించి జగనన్న సురక్ష పథకం వలన ప్రజలకు ఎటువంటీ ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం వారు గ్రామంలోని ప్రతి ఇంటీకి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని జగనన్న సురక్ష పథకం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు,ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని ప్రతి ఇంటీకి వచ్చి మీ సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు. ఈ పథకంలో కుల,ఆదాయ,జనన,మరణ, వివాహ, కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం,పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా అందివడం జరుగుతుందన్నారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజలందరు తెలుసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిఓ భాష, కక్కలపల్లి సర్పంచ్ క్రిష్ణయ్య, ఎంపిటిసి పెన్నోబిలేసు, పంచాయితీ కార్యదర్శి సర్దార్ వలి, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది, వలంటర్లీ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలందరికి వివరించాలి

- కాటీగానికాల్వ గ్రామ సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి



జగనన్న సురక్ష గురించి వివరిస్తున్న సర్పంచ్,అధికారులు

**అనంతపురం రూరల్, జూన్24ప్రభాతవార్త:**

జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలందరికి వివరించాలని అనంత రూరల్ మండలం కాటీగానికాల్వ గ్రామ సర్పంచ్ శీలక శారద ఆదినారాయణ రెడ్డి సచివాలయ కన్వీనర్లుకు,గృహ సారధులకు, వలంటర్లీకు,సచివాలయ సిబ్బందికి తెలిపారు.జగనన్న సురక్ష కార్యమంపై శనివారం కాటీగానికాల్వ సచివాలయ కన్వీనర్లుకు,గృహ సారధులకు, వలంటర్లీలతో సర్పంచ్ అధ్యక్షతన మండల అధికారులు సమీక్ష నిర్వహించి జగనన్న సురక్ష పథకం వలన ప్రజలకు ఎటువంటీ ప్రయోజనాలు కలుగుతాయోతెలియజేశారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజలందరికి తెలపాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి పెన్నోబిలేసు,కక్కలపల్లి సర్పంచ్ క్రిష్ణయ్య,ఎంఈఓ వెంకటస్వామి,ఎంపిడిఓ వై.పుల్లయ్య,సిఎస్‌డిఓ బాష, పంచాయితీ కార్యదర్శి సర్దార్ వలి,సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ పాల్గొన్నారు.

## కుర్చీలు, ట్యూబ్స్ లైట్లు, ఫ్యాన్లు విరాళం

**అనంతపురం కల్చరల్, జూన్ 24 ప్రభాతవార్త**



కుర్చీలు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు వితరణ చేస్తున్న దృశ్యం

ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను అందిస్తూ దినదినాభి వృద్ధి చెందుతూ వారి సేవలను మరింత విస్తృతం చేస్తున్న ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు లాల్‌బాషా. ఈ సందర్భంగా శనివారం ట్రస్టుకు అనంతపురం టౌన్ మూడవ రోడ్డు వాస్తవ్యులు విజయ్‌కుమార్ సన్/ఆఫ్ జి.శివప్రసాద్, నాగమణి, వారి కుటుంబ సభ్యులు సోదరుడు అనిల్, మరదలు మేఘన, వారి కుమారుడు మన్విక్ అందరూ కలిసి విజయ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆజాద్‌నగర్‌లో వృద్దులు, నిస్సహాయ మహిళలు, పేద విద్యార్థుల కొరకు ఆదరణ హోంకు రూ.30వేలు విలువ చేసే 20 కుర్చీలు, 15 ట్యూబ్‌లైట్లు, 3 క్రాంప్టన్ ఫ్యాన్లను విరాళంగా అందించారు.

## రాయితీ వేరుశెనగను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలి




వేరుశెనగ విత్తన కాయాలు పంపిణీ చేస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు.

**అనంతపురం రూరల్,జూన్24ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వేరుశెనగను రైతులందరు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ శైలజాకుమారి,మండల వ్యవసాయశాఖ అధికారిని శశికళ,ఏఈఓ మురళికృష్ణ పేర్కొన్నారు.సోమవారం అనంత రూరల్ మండల పరిధీలోని చియ్యేడు పంచాయితీలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో పని చేస్తూరైతుల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు.గతంలో రైతులు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయాలు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారని కానీ నేడు అలా కాకుండా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఏ గ్రామంలోని రైతులు ఆ గ్రామంలోనే సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కావున ఈ అవకాశంను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం రైతులకు వేరుశెనగ విత్తన కాయాలను అందజేశారు. అనంతరం చియ్యేడు, పూలకుంట,మన్నీల గ్రామాల్లోని ఆర్‌బికెలను తనిఖీ చేసి అక్కడ ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో శ్వేత,భువనేశ్వరి, సచివాలయ సిబ్బంది,వాలంటర్లీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 24-06-2023 PM 10:37 Page 1



# టిడిపి మేనిఫెస్టోతో వైసీపీ నేతల ప్యాంట్లు తడుస్తున్నాయి

- బస్సు యాత్రకు అనూహ్యస్పందన - వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావడం ఖాయం
- మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి - పుట్టపర్తిలో కొనసాగిన బస్సు యాత్ర




బస్సు యాత్రలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, బస్సు యాత్రలో టిడ్కో ఇళ్ల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న టీడీపీ నేతలు

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో**



టీడీపీ జిల్లా నేతలకు స్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోను చూసి వైసీపీ నేతల ప్యాంట్లు తడుస్తున్నాయని, వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని వచ్చే ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సీఎం కావడం తథ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెల్లడించారు. అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర టీడీపీ నేతలు నిర్వహించిన బస్సు యాత్ర శనివారం నిర్వహించారు. నల్లమాడ మండలం బొగ్గులపల్లి వద్ద నుంచి రామాపురం, గోపేపల్లి, రాగానిపల్లి, నల్లమాడ మీదుగా కొత్త చెరువు వరకు బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా టీడీపీనేతల మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాల పేరుతో సంపదను జనానికి పంచి అభివృద్దిని పట్టించుకోలేదన్నారు. టిడిపి నేత మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే సంపదను సృష్టించేందుకు కృషి చేస్తాడని, ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూ గతంలో టీడీపీ అమలు చేసి ప్రస్తుతం రద్దైన సంక్షేమ కార్యక్రమాలు కూడా కొనసాగించి మెరుగైన పాలనను అందిస్తామన్నారు. వైసీపీ హయాంలో దౌర్జన్యాలు, భూ కబ్జాలు, అరాచకాలు పెరిగిపోయాయని, వైసీపీ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు. తాజాగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. టీడీపీ మేనిఫెస్టో ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ అమ్మఒడి పథకం అమలు చేస్తామన్నారు. 12 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు ప్రతి మహిళకు నెలకు 1500 ఇస్తామన్నారు. మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకు 3వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. బిసిలకు అభ్యున్నతి కోసం ఒక చట్టాన్ని కూడా తీసుకొస్తామన్నారు. ఈ విధంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో వల్లే ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఈ మేనిఫెస్టో ట్రైలర్ మాత్రమేనని ఫైనల్ మేనిఫెస్టో వస్తే వైసీపీ నేతల కళ్లు బయర్లుగమ్ముతాయని ఆయన వెల్లడించారు. బస్సు యాత్రలో టీడీపీ నేతలు మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, టీడీపీనేతలు బికె.పార్థసారధి, బిటి నాయుడు, నిమ్మలకిష్టప్ప, హనుమంతరాయ చౌదరి, కందికుంట వెంకటప్రసాద్, ఉమామహేశ్వరనాయుడు, బచ్చులపుల్లయ్య, పర్వీను, అంబికా లక్ష్మినారాయణ, సామకోటి ఆదినారాయణ, దేవళ్ల మురళీ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బస్సు యాత్రలో పాల్గొన్న జిల్లా నేతలకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జ్ఞాపికలు అందజేశారు. బస్సు యాత్ర సందర్భంగా అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను పరిశీలించారు.

# బస్సు యాత్రకు అపూర్వ స్పందన

- నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు - భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రతో వైకాపా వెన్నులో వణుకు - అపద్దాల ముఖ్యమంత్రి జగన్‌ను గద్దె దింపాలి
- బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ నేతలు



పట్టణంలో పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలు

**కదిరి, జూన్ 24 ప్రభాతవార్త**

భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యయాత్రలో భాగంగా శనివారం కదిరి పట్టణంలో బస్సు యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వచ్చారు. స్థానికులు, టీడీపీ కార్యకర్తల నుంచి బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించింది. రూరల్ మండల పరిధిలోని కౌవులేపల్లి వద్ద




సమావేశంలో మాట్లాడుతున్న అనంతపురం టీడీపీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు , ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి




టిడ్కో ఇళ్ల వద్ద సెల్ఫీ తీసుకుంటున్న టీడీపీ ముఖ్య నాయకులు , సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

ఉన్న పివిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నుంచి బస్సు యాత్ర ప్రారంభమైంది. నాగిరెడ్డిపల్లి, బేరుపల్లి కోర్టర్స్, నిజాంవలి కాలనీ మీదుగా బస్సు యాత్ర సాగుతూ జివిమాన్ సర్కిల్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి కాలవ శ్రీనివాసులు, మాజీఎమ్మెల్యే టిడిపినియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జ్ బిటి నాయుడుతదితరులుమాట్లాడుతూ..భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యయాత్రతో వైకాపావెన్నులోవణుకు పుట్టుకోందని ఆరోపించారు. ప్రజలు స్వచ్చందంగా తమ వద్దకు వచ్చి వారు పడుతున్న కష్టాలను వెల్లబోసుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, సంక్షేమం నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని వారి నుంచి అపూర్వమైన స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. మినీమేనిఫెస్టోను ప్రజల్లోకివిస్తృతంగా తీసుకెళ్లాల్సినబాధ్యత మనందరిపైఉందన్నారు.అపద్దాల ముఖ్యమంత్రినిసాగనంపాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు.

**మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటాం : మాజీ ఎమ్మెల్యే కందికుంట :** మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వహయాంలో మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబునాయుడు పాటు పడ్డారని గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల సంక్షేమ పథకాలను తొలగించారని ఆరోపణలు గుప్పించారు. మైనార్టీల కుటుంబాలలో మార్పు తీసుకురావాలి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్న ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దుల్హాన్ పథకం, రంజాన్‌తోఫా తదితర పథకాలను తీసివేశారని విమర్శించారు. ఇమామ్, మౌజాన్‌లకు జీతాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మసీదుల వల్ల ఇమామ్, మౌజాంలకు ఇంటి నిర్మాణాలు చేపడుతామన్నారు. కదిరిలో యువత మత్తు పదార్థాలకు బానిసై చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు అండగా నిలబడింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. కరువు జిల్లాలో 90శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందజేశామన్నారు. అధికారంలో కి వచ్చిన వైకాపా రైతాంగాన్ని ఏ మాత్రం పట్టించుకోలే దన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు మానస పుత్రిక అయినటువంటి హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కృష్ణ జలాలను నియోజకవర్గా నికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. కదిరి మున్సిపాలిటీలో కుక్కలు చిన్న పిల్లలపై దాడిచేసి గాయపరిచినా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తిచేసినప్పటికీ వైఫల్యంచెందారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ఉన్న అంశాలను బాధ్యతకలిగిన ప్రతికార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్విరామంగా చేయాలన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌కు గట్టిగా బుద్దిచెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇక్బాల్‌రోడ్, కోనేరు, మగ్గాల కోర్టర్స్ మీదుగా బస్సు యాత్ర సాగింది. అనంతరం గత ప్రభుత్వ హయాంలో గట్ల వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్లను తెలుగుదేశం పార్టీ నేతలు పరిశీలించి సెల్ఫీ తీసుకున్నారు. అక్కడి నుంచి బస్సుయాత్ర కొనసాగిస్తూ అలీపురంతాండా, కెఎన్ పాళ్యం, యాకాల చెరువుపల్లి వద్దకు బస్సు యాత్రను కొనసాగిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పుట్టపర్తి నియోజకవర్గంలోకి బస్సు యాత్ర ప్రవేశించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, రాజేంద్రనాయుడు, రాజశేఖర్, లక్ష్మిపతినాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో రాణించేలా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న జగన్‌ప్రభుత్వం

- పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న నాడునేడు కార్యక్రమం
- నగర అభివృద్ధికి అత్యధికప్రాధాన్యత ఇస్తున్నాం
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



పాఠశాల కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జూన్ 24ప్రభాతవార్త**

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 48వ డివిజన్‌లోని ఇందిరాగాంధీ నగర పాలక ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ.. పాఠశాలల రూపురేఖలు మార్చేలా నాడు నేడు కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని విద్యాకానుక కిట్లను పాఠశాల ప్రారంభం రోజే అందించిన ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందన్నారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేపడుతూ నగర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నగర అభివృద్ధి కోసం కేటాయించిన ప్రత్యేక గ్రాంట్ రూ.25 కోట్లతోపాటు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లోభాగంగా ప్రతిసచివాలయంకు 20 లక్షల చొప్పున విడుదలైన రూ.17.50 కోట్లతో చేపడుతున్న పనులు కూడా వేగవంతంగా చేపడుతున్నామని, నగరంలోని ప్రదాన రోడ్లతోపాటు అంతర్గత రహదారుల పనులు కూడా వేగవతంగా జరుగుతున్నాయని మరో నాలుగు నెలల్లో ఆయాపనులన్నీ పూర్తి అవుతాయని ఎమ్మెల్యే అనంత పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ రమణారెడ్డి, కార్పోరేటర్లు శ్రీనివాసులు, శేఖర్‌బాబు, రాజేశ్వరి, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, ఇషాక్, వైసీపీ నేతలు రామచంద్ర, రాధకృష్ణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా రీసర్వే పూర్తి చేసేందుకు చర్యలు

- జిల్లాకలెక్టర్ పి.అరుణ్ బాబు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు

**శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాల క్రింద జిల్లాలో రీ సర్వే చేపట్టిన ఆయా గ్రామాల యందు లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వివరించారు. శనివారం విజయవాడ సిఎస్ కార్యంపు కార్యాలయం నుండి జగనన్న భూహక్కు, భూరక్ష, రీ సర్వే, ప్రియారిటీ భవనాలు, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్‌రెడ్డి, మముఖ్యమంత్రి సలహాదారు, స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు అజయ్‌కల్లాం, స్పెషల్ సిఎస్ రెవెన్యూ మరియు సిసిఎల్ఎ జి.సాయిప్రసాద్, సిఎం అదనపు కార్యదర్శి ఆర్.ముత్యాలరాజు, అదనపు సిసిఎల్ఎ ఇంతియాజ్,సిసిఎల్ఎ సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తదితర అధికారులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన విసిహాలునుండి జిల్లాకలెక్టర్ పి.అరుణ్ బాబుతోపాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆయా శాఖలఅధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం క్రింద జిల్లాలో రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో వేగవంతంగా పనులు చేపడుతున్నామన్నారు. రీ సర్వే చేపట్టిన కొన్ని గ్రామాల్లో 10,12 వేల ఎకరాల వరకు భూములు ఉన్నాయని, కర్ణాటక రాష్ట్రానికి ఆనుకొని ఉన్న గ్రామాల్లో రైతులు వలసలు వెళ్ళడంతో వారిని తిరిగి పిలిపించి బౌండరీలు ఏర్పాటు చేయడం, నోటీసులు పంపించి రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయడం వంటిచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ వీడియా కాన్ఫరెన్స్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా ఎడి రామకృష్ణ, పిఆర్ ఎస్ఇ గోపాల్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షాదీఖానా నిర్మాణం పూర్తి కాదా..?!

- నాలుగేళ్లు గడిచిపోయినా అంగులం కదలని పనులు - గాలికి కొట్టుకుపోయిన మైనార్టీ మంత్రి హామీ
- శిథిలమై వినియోగంలోలేని పాత షాదీఖానా - వేదిక లేక ఇబ్బందులు పడుతున్న ముస్లింలు



నిర్మాణంలో ఆగిపోయిన షాదీఖానా భవన నిర్మాణం

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని ముస్లీం షాదీఖానా నిర్మాణం ఎప్పటికి పూర్తి అవుతుందన్నది సమాధానంలేని ప్రశ్నగా మిగిలిపోయింది. పనులు అర్థాంతరంగా నిలిచిపోయి నాలుగేళ్లు పూర్తి కావస్తుండగా షాదీఖానా గుర్చి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాయంపల్లి రోడ్డు కూడలి పక్కన దాదాపు 48 లక్షల రూపాయల వ్యయంతో షాదీఖానా నిర్మాణం ప్రారంభించగా నాడు వేగంగా పనులు జరిగి పిల్లర్లు వేసి పైకప్పు పనులు పూర్తి చేశారు. ఆ తరువాత నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయాయి. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకిరాగా ఇప్పటివరకు పనులు ఒక్క అంగులం కూడా ముందుకు కదలకపోవడం విశేషం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళు 2020లో మైనార్టీ నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ మంత్రి అంజాద్ బాషాను కడపకు వెళ్లి కలిసి షాదీఖానా నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన హామీ ఇచ్చారు. ఆ తరువాత ఉరవకొండ పర్యటనకు వచ్చిన సందర్భంలోనూ ఆయన బహిరంగ సభలో షాదీఖానా పూర్తికు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించగా జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారులు షాదీఖానాను పరిశీలించి మిగిలిన పనులు పూర్తికు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి షాదీఖానా పెండింగ్ పనుల పూర్తికు ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు కాకపోవడంపై ముస్లీంలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ధరల పెరుగుదల కారణంగా ఇప్పుడు షాదీఖానా పూర్తి కావాలంటే కనీసం 2 కోట్ల రూపాయల వరకు నిధులు అవసరమవుతాయని చెబుతున్నారు. ఇదిలావుండగా దివంగత వి.గోపీనాథ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇందిరానగర్ బీసీ హాస్టల్ వెనుకవైపున నిర్మించిన షాదీఖానా (ఎంఎస్ పంక్షన్‌హాల్) నేడు పూర్తిగా శిధిలమైపోవడంతో దాదాపు రెండేళ్లుగా వినియోగించడంలేదు. ఉన్న షాదీఖానా శిధిలమైపోయి, నూతనంగా చేపట్టిన షాదీఖానా నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయి ముస్లీం మైనార్టీలు వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి సరైన వేదికలేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం షాదీఖానా పూర్తికు అవసరమైన నిధులు మంజూరు చేసి ముస్లీం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధిపట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంది.



శిథిలమైపోవడంతో వినియోగించకుండా వదిలేసిన ఎంఎస్ పంక్షన్‌హాల్ (షాదీఖానా)

# ఉత్తర అమెరికా తెలుగు సంఘం, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు మధ్య సహకారం

- భవిష్యత్ సహకారాలపై ఆర్డిటితో చర్చించిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు
- ఆరోగ్యం, విద్యగురించి భవిష్యత్తు సహకారంపై చర్చలు

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో**



మాంఛో ఫెర్రర్‌తో నూతి బాపయ్య చౌదరి

ఉత్తరఅమెరికా తెలుగుసంఘం అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి (బాపు) ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్‌తో చర్చ కోసం సంస్థ తరపున సమావేశమయ్యారు. సంస్థల మధ్య భవిష్యత్తులో సహకారం కోసం యుఎస్‌లోని డల్లాస్‌లో గత నెలలో ఇద్దరిమధ్య జరిగినసమావేశానికి కొనసాగింపుగా ఈ చర్చ జరిగింది. విద్య, ఆరోగ్యంపై పని చేయడానికి రెండుసంస్థలు ప్రాథమికంగా అంగీకరించడంతో ఇది సానుకూలంగా ముగిసింది. తదుపరి చర్చలను రాబోయే రోజుల్లో అమెరికాలోని విన్సెంట్ ఫెర్రర్ ఫౌండేషన్ ముందుకు తీసుకెళ్తుంది. అంగీకరించి ప్రాజెక్టుపై మరిన్ని వివరాలు చర్చించిన తరువాత ఉత్తర అమెరికా తెలుగు సంఘానికి ప్రతిపాదన సమర్పించబడుతుంది. ఈ సహ కారం చిరకాలం కొనసాగుతుందని, తెలుగు ప్రజలకు మేలు జరుగుతుందని ఆర్డిటి ఆశాభావం వ్యక్తం చేసింది. ఆరోగ్యం, విద్య సార్వత్రిక విషయాలు, అవసరమైన అంశాలు కూడా, ఇవి రెండు సంస్థల ఉమ్మడి లక్ష్యం, అందుకే మేము ఈరెండు అంశాలపై పని చేయాలని నిర్ణయించుకున్నామని ఆర్డిటి, వనరుల సమీకరణ సెక్టార్ డైరెక్టర్ సాగర్‌మూర్తి తెలిపారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం అనేది తెలుగు ప్రజల కోసం ఏర్పాటైన ఒక లాభాపేక్ష లేని జాతీయ సంస్థ, ఇది తెలుగు సమాజానికి సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన సహాయ సేవలను ప్రయోజనకరంగా, సమర్థవంతంగా అందిస్తున్నది.

**రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు గురించి :** 1969 నుంచి, పిల్లల మహిళల, వైకల్యం గల వ్యక్తుల పట్ల ప్రత్యేక శ్రద్దతో భారతదేశ గ్రామీణ కమ్యునిటీల (సమూహాల) జీవన నాణ్యత మెరుగుదలకోసం పని చేస్తున్న ఒక ప్రభుత్వేతర సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డిటి). నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు అండ్ ఆసుపత్రులు, గృహనిర్మాణం, వసతులకల్పన, మరింత ఆరోగ్యకరమైన పర్యావరణ, వీటన్నింటితో కూడిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ఆర్డిటిఅమలుచేస్తున్నది. క్రీడలు, సార్వత్రిక కార్యక్రమలా ద్వారా పిల్లల్లో దాగివున్న ప్రతిభకు సానబెడుతున్నది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 3800పైగాగ్రామాల్లోఆర్డిటిపనిచేస్తుందని తెలియజేశారు.

# అలా..ఇలా..ఎలా..సినిమా నేడు ఆడియో రిలీజ్

**హిందూపురం, జూన్ 24, ప్రభాతవార్త**



సినీ నిర్మాత కొల్లకుంట నాగరాజు

హిందూపురంకు చెందిన యువకుడు కొల్లకుంట నాగరాజు నూతనంగా నిర్మించిన అలా.ఇలా..ఎలా... సినిమా ఆదివారం ఆడియో రిలీజ్ ఈవెంట్ ఫంక్షన్ నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. హిరో హీరోయిన్లుగా శక్తి,పూర్ణ నటిస్తుండగా బ్రహ్మానందం, అలీ, నాగబాబు, హరిప్రియ,సితార, సీత మొదలగువారు ఇందులో నటించారు. సాయంత్రం 6 గంటలకు స్థానిక ఆర్కే ఫంక్షన్ హాలులో జరగనున్న ఈవెంట్‌కు సినీ అభిమానులు హాజరై ఆశీర్వదించాలని నిర్మాత నాగరాజు కోరారు.

మొదటి పేజి తరువాయి






